***RELEASED FROM***

***CPI(M) State Office***
H.No. 27-30-9, Akulavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 16 జూన్, 2023.

## ప్రొ॥ హరగోపాల్ తదితరులపై పెట్టిన దేశద్రోహం కేసును (ఉపా) వెంటనే ఉపసంహరించుకోవాలి

పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ, ప్రభుత్వానికి సరైన సూచనలు చేస్తూ, అభ్యుదయ భావాలతో రాష్ట్ర, దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అలాంటి వ్యక్తికి మావోయిస్టులతో సంబంధాలున్నాయనే నెపంతో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం దేశద్రోహం కేసును బనాయించడాన్ని వామపక్ష పార్టీలు ఖండిస్తున్నాయి. తక్షణమే ఈ కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

ప్రొఫెసర్‌గా తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి రిటైర్డ్ అయిన తరువాత కూడా ప్రొ॥ హరగోపాల్ ప్రజాసేవలో వున్నారు. ఉపాధి, త్రాగునీరు, భూసమస్యలు, దళిత, గిరిజనులపై దాడులు తదితర అంశాలపై స్పందిస్తూ సమావేశాలు, సెమినార్లు పెడుతూ ప్రభుత్వం దృష్టికి తెచ్చి సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. 2022 ఆగష్టు 19న ములుగు జిల్లా తడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ప్రసాద్‌తో 50 మంది మావోయిస్టులు సమావేశమైనట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ సమావేశంలో పాల్గొన్నవారిలో 44వ వ్యక్తిగా హరగోపాల్ పేరుతో నమోదు చేసి, ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ఈ సమావేశంలో చర్చించారనే నెపంతో 150 మందిపై దేశద్రోహం కేసులు నమోదు చేయడం అప్రజాస్వామికం. ఉద్యమాలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేశారని, డైరీలలో పేర్లు ఉన్నాయని దేశద్రోహం క్రింద కేసులు నమోదు చేయడం గర్హనీయం.

సుప్రీం కోర్టు అభిశంసించిన దేశద్రోహ చట్టాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవాలి. ప్రొ॥ హరగోపాల్ మరియు ఇతరులపై పెట్టిన దేశద్రోహం కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రజలు, ప్రజాతంత్రవాదులు, మేధావులు ప్రభుత్వ ఈ చర్యను నిరసించాలని వామపక్ష పార్టీలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

(వి.శ్రీనివాసరావు)
సిపిఐ(యం)

(కె.రామకృష్ణ)
సిపిఐ

(వై.సాంబశివరావు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(జాస్తి కిషోర్‌బాబు)
సిపిఐ(యంఎల్)

(కాటం నాగభూషణం)
యంసిపిఐ(యు)

(యన్.మూర్తి)
సిపిఐ(యంఎల్) లిబరేషన్

(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(బి.ఎస్. అమర్‌నాథ్)
యస్‌యుసిఐ(సి)

(పి.వి.సుందరరామరాజు)
ఫార్వర్డ్‌బ్లాక్

(జానకి రాములు)
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ